RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

జన సంఘర్షణ దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,

నియోజకవర్గ ఆర్.సి.ఐ, మండల స్థాయి రిపోర్టర్లుగా

పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన

యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9550558911-6305026524



| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 34 Vol: 34 | జులై 01 బుధవారం 2026 May 01 Friday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|




## ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం

- కావాలనే తెలంగాణపై బిజెపి కక్ష
- బిజెపి, బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

2

## అసోంలో భారీ ఆపరేషన్

**అక్రమంగా తరలిస్తున్న 37 కిలోల బంగారం స్వాధీనం**

**గౌహతి, జనసంఘర్షణ :** అస్సాం పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న 37 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.55 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. బహుశా అస్సాం పోలీస్ చరిత్రలోనే ఇంతపెద్ద మొత్తంలో బంగారం సీజ్ చేసిన ఘటన ఇదే కావొచ్చని డీసీపీ శాంభవి మిశ్రా తెలిపారు. గువాహటిలో అక్షయ్ బన్సోడే (32) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. బంగారం అక్రమ రవాణాపై నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ చేపట్టాం. 24 క్యారెట్ల బంగారు కడ్డీలతో పాటు దాదాపు 13 గ్రాముల

➤ మిగతా 2వ పేజిలో..



## సిఎంతో హెచ్‌డిఎఫ్‌సి ప్రతినిధుల భేటీ

- సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభం

2

# పదవి ఎవ్వరికీ శాశ్వతం కాదు

- ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు
- పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు
- ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం
- రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం
- రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం
- బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం
- కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు
- కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు
- మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు
- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు
- శిల్పకళావేదిక సభలో సిఎం రేవంత్ విమర్శలు



**హైదరాబాద్, జనసంఘర్షణ :** పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచి వాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను, చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

- హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం
- గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం...
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్
- అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ'
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్, జనసంఘర్షణ:** ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్-2026 అంతర్జాతీయ

➤ మిగతా 2వ పేజిలో..

## 30 నెలల్లో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధుల ఎగవేత




- సభల పేరుతో నాటకాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదు
- మరోమారు ఎక్స్ వేదికగా రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, జనసంఘర్షణ:** 30 నెలల పాలనలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఏకంగా నాలుగుసార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు. ఈ మేరకు

➤ మిగతా 2వ పేజిలో..



## కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు ఏటీఎంగా తెలంగాణ

- బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ

**హైదరాబాద్, జనసంఘర్షణ:** కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

➤ మిగతా 2వ పేజిలో..

## సాంస్కృతిక క్రీడా వివాదానికి అమెరికా సుప్రీం తెర

**మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లకు చెక్**

**న్యూయార్క్, జనసంఘర్షణ :** అమెరికాలో సుదీర్ఘ కాలంగా సాగుతున్న సాంస్కృతిక, క్రీడా వివాదానికి ఆ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తెరదించింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే మహిళల, బాలికల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లు పాల్గొనకుండా పలు రాష్ట్రాలు విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ తీర్పుతో రిపబ్లికన్ పార్టీ నేతృత్వంలోని ఐడహో, వెస్ట్ వర్జీనియాతో పాటు మరో రెండు డజన్లకు పైగా అమెరికా రాష్ట్రాలకు పెద్ద ఉపశమనం లభించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో ఇకపై ఆయా రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులు తమ 'లింగ గుర్తింపు' ఆధారంగా కాకుండా, పుట్టినప్పుడు నమోదైన లింగ నిర్ధారణ ఆధారంగానే క్రీడా పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అంటే, అబ్బాయిలుగా

➤ మిగతా 2వ పేజిలో..

# ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట,జూన్ 30: తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా ఎరువుల సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ బాధ్యత అని చెప్పుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువుల సకాలంలో విడుదల చేయడంలో ఇద్దరు కేంద్రమంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ పక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి గిట్టని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అదేపనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేసే మంచి పనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్,హరీష్ రావులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎవరిపైనా కక్షపూరిత చర్యలు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్లను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని మంత్రి ఎద్దేవా చేశారు. ఆశ ఉండడంలో తప్పులేదని, కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్.. ఒకే తాను ముక్కలని విమర్శించారు. కాళేశ్వరం అవినీతి, థర్మల్ పవర్ ప్లాంట్ల అక్రమాలపై సీబీఐ విచారణ కోరితే.. కేంద్రం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

## 30 నెలల్లో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధుల ఎగవేత

**మొదటి పేజి తరువాయి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించు కుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసే ఈ దిక్కుమాలిన చర్యలు ఏమాత్రం పనిచేయవని గుర్తుపెట్టుకో. కేంద్రం ఎంత కొంటే అంతే కొంటామని పంట కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకున్న మీ చేతకానితనాన్ని చూసి అన్నదాతలు పట్టలేని కోపంతో రగిలిపోతున్నారు. కేసీఆర్ టంచన్‌గా 11 సార్లు, రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాలో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని దండగలా మార్చి, రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రైతు బాంధవుడిగా కేసీఆర్ నిలిచి ఉంటే.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలి ఉంటారని గుర్తుపెట్టుకోండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## అసోంలో భారీ ఆపరేషన్

**మొదటి పేజి తరువాయి** బరువు ఉన్న వెండి ముక్కలు స్వాధీనం చేసుకున్నాం అని ఆమె తెలిపారు. ఈ ముఠాకు అంతర్జాతీయ గోల్డ్ స్మగ్లింగ్ ముఠాతో సంబంధం ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదొక భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాకు సంబంధించినదిగా తెలుస్తోందని పోలీసులు తెలిపారు. బన్సోడే గతంలో మూడుసార్లు 20 కిలోల బంగారాన్ని అక్రమంగా తరలించాడని, తాజాగా నాలుగోసారి తరలిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు.

## స్కూలు బస్సుపై కూలిన చెట్టు

### 11 ఏళ్ల బాలుడు మృతి..పలువురికి గాయాలు

ముంబై,జూన్ 30 ముంబై నగరంలో విషాదం చోటుచేసుకుంది. ఓ పెద్ద చెట్టు స్కూల్ బస్సుపై కూలిపడిన ఘటనలో ఓ బాలుడు మృతి చెందాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం మధ్యాహ్నం ఓ స్కూల్ బస్సు చెంబూర్ రోడ్ నంబర్ 11లో వెళుతుండగా పెద్ద చెట్టు కూలి బస్సుపై పడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 13 మంది విద్యార్థులు ఉన్నారు. చెట్టు బస్సుపై పడగానే బస్ కండక్టర్, స్థానికులు వేగంగా స్పందించారు. ధ్వంసం అయిన బస్సు నుంచి పిల్లలను బయటకు తీసుకువచ్చారు. గాయపడ్డ ఐదుగురిని చెన్ ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలోనే పోలీసులకు, ముంబై ్ర÷ర్ బ్రిగేడ్‌కు సమాచారం వెళ్లింది. పోలీసులు, ్ర÷ర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలెట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ 11 ఏళ్ల విహాన్ శ్రీవాస్తవ్ అనే బాలుడు జెన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. మిగిలిన ఐదుగురి పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఘటన గురించి తెలియగానే ముంబై మేయర్ రీతూ తావ్‌డే జెన్ ఆస్పత్రికి వెళ్లారు. బాధితులను, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రీతూ తావ్‌డే మాట్లాడుతూ.. 'ఈ సంఘటన ఎంతో బాధాకరం. నేనో తల్లిగా ఇక్కడికి వచ్చాను. పిల్లల తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆ స్కూల్ బస్సులో ప్రమాదం జరిగినపుడు 13 మంది ఉన్నారు. వారిలో 12 మంది క్షేమంగా బయటపడ్డారు. ఓ బాలుడు మృతి చెందాడు' అని తెలిపారు.

# పదవి ఎవ్వరికీ శాశ్వతం కాదు

**మొదటి పేజి తరువాయి** లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. 30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి మీరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము మీకేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేమీ ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు.. వేశారా?ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆయన చెప్పారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చాం. మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. మహిళలతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి యజమానులుగా చేశాం. రెండేళ్లలోనే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడ్డాయి. రైతుల వరిసాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలి. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అనుకునేలా చేస్తున్నాం. 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9వేల కోట్లు వేస్తాం. ఒక్కో సమస్యను చక్కబెట్టుకుంటూ సంక్షేమం కొనసాగిస్తున్నాం.

## కాంగ్రెస్ దిల్లీ దర్బార్‌కు ఏటీఎంగా తెలంగాణ

**మొదటి పేజి తరువాయి** రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి దిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. దిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

### సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాద్,జూన్ 30 ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకువస్తున్న సంస్కరణలను మిట్టల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

## సాంస్కృతిక క్రీడా వివాదానికి అమెరికా సుప్రీం తెర

**మొదటి పేజి తరువాయి** పుట్టి ఆ తర్వాత అమ్మాయిలుగా మారిన ట్రాన్స్‌జెండర్లు.. ఇకపై మహిళల క్రీడా విభాగాల్లో పోటీ పడటానికి వీలుండదు. ఈ నిబంధనను కన్జర్వేటివ్ వర్గాలు గట్టిగా సమర్థిస్తున్నాయి. పురుష శారీరక దారుఢ్యం ఉన్నవారు మహిళల విభాగంలో పోటీ పడటం వల్ల అసలైన మహిళా అథ్లెట్లకు అన్యాయం జరుగుతుందన్న వారి వాదనతో కోర్టు ఏకీభవించింది. గత ఏడాది మైనర్లకు ఇచ్చే లింగ మార్పిడి చికిత్సలపై టెన్నెస్సీ రాష్ట్రం విధించిన నిషేధాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించిన సంగతి తెలిసిందే. తాజాగా వచ్చిన ఈ తీర్పు అమెరికా వ్యాప్తంగా క్రీడా, రాజకీయ రంగాల్లో పెద్ద చర్చకు దారితీసింది. మానవ హక్కుల సంఘాలు ఈ తీర్పును వ్యతిరేకిస్తుండగా, క్రీడల్లో సమానత్వం సాధించడంలో ఇది ఒక పెద్ద విజయమని రిపబ్లికన్ రాష్ట్రాలు కొనియాడుతున్నాయి.

## జప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

**మొదటి పేజి తరువాయి** ఏరోస్పేస్ / డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణెళి కొత్త చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంల్లో ÷టైర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు.

'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు.

ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. ఈూష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు.

## సిఎంతో హెచ్‌డిఎఫ్‌సి ప్రతినిధుల భేటీ

- సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభం

హైదరాబాద్,జూన్ 30 ఎంసీ.ఆర్.హెచ్.ఆర్డీ బోధీ పెవిలియన్ లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, భూపాలపల్లి ఎంఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు, సీఎంవో ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐతా ప్రకాష్ రెడ్డి ,హెచ్ డీఎఫ్ సి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు అంబులెన్స్ ను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. .వర్చువల్ గా భూపాలపల్లిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మిషన్ ను ప్రారంభించారు. సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలతో లాజిస్టిక్ పార్క్ లు,గోడౌన్ లు,రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటి కోసం పెద్దయత్తున రుణాలు మంజూరు చేయాలని,మహిళా సంఘాలు రుణ చెల్లింపులు చాలా బాగున్నాయన్నారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

- **సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు**
- **నిరుపేద యువకుడికి పునర్జన్మనిచ్చిన వైద్య బృందం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం నియోజకవర్గం, జూన్ 30(జనసంఘర్షణ):

వెంకటాపురం మండలం, సుదిబాక గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మడప భాస్కర్, విద్యుత్ షాక్‌కు గురై శరీరంలో సుమారు 60 శాతం వరకు తీవ్ర కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ప్రాణాలు కాపాడుకోవడానికి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించగా, సుమారు రూ.20 నుండి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబం చికిత్స కోసం తమ పొలాలను కూడా విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక చికిత్స కొనసాగించే స్థోమత లేక తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే, ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ తెల్లం వెంకటరావుని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, రోగిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించి అవసరమైన వైద్య సేవలను అందించేలా చర్యలు చేపట్టారు. ఆసుపత్రిలో జనరల్ సర్జన్ అందుబాటులో లేని పరిస్థితుల్లో, స్వయంగా జనరల్ సర్జన్ అయిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు నాలుగు నుంచి ఐదు గంటలపాటు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ బి దేవరాజ్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ తాటి మల్లేష్, డాక్టర్ నికిత, డాక్టర్ కౌండిన్య, నర్సింగ్ సిబ్బంది, అనస్థీషియా బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమిష్టిగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన కేసుకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు స్వయంగా శస్త్రచికిత్స చేయడం అభినందనీయమని, ఆయన సేవాభావం ప్రభుత్వ వైద్య సేవల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ప్రస్తుతం రోగి ఆరోగ్యం మెరుగుపడుతూ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. రోగి తల్లిదండ్రులు మాట్లాడుతూ..చికిత్స కోసం మా ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక మాకు దారి కనిపించని సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు , భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మా బిడ్డకు కొత్త జీవితం ఇచ్చారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాము, అని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించగల సామర్థ్యం ఉందని, భద్రాచలం ఏరియా ఆసుపత్రి మరోసారి నిరూపించిందని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు మెదక్ షీ టీం నిరంతరం కృషి

- **జిల్లాలో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్.. 12 ఈ-పెట్టీ కేసులు నమోదు.**
- **జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.**
- **వేధింపులకు గురైతే వెంటనే షీ టీంను సంప్రదించండి: మెదక్ జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాసరావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30: (జన సంఘర్షణ)

మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపులపై షీ టీం నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. షీ టీం జూన్ నెలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యల్లో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన 12 మందిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మహిళలు,బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళల భద్రత, అత్యవసర సేవలు, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రజల




సహకారం కూడా ఎంతో అవసరమని, వేధింపుల సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

- **కౌన్సిల్ మెంబర్‌గా నేను మాట్లాడిన వార్డు,పట్టణ సమస్యలు.**
- **ఎనిమిదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)

సి సి, డ్రైనేజీ పెండింగ్‌లో ఉన్న పనుల గురించి, శిధిలావస్థలో ఉన్న పాత ఇళ్లను తొలగించుట గురించి, మినీ వాటర్ ట్యాంక్ పైన సి సి టాప్ వేయుట గురించి, వార్డులో ప్రభుత్వ పథకాల అమలు పట్టణ సమస్యలు. పట్టణ ప్రధాన రహదారి విస్తరణ జాప్యం ఎందుకు జరుగుతుంది. మున్సిపాలిటీ 13 దుకాణాలు టెండర్ కు పిలవాలని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధి కి ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యం లో నిర్ణీత పరిధులను నిర్ణయిస్తే ప్లాట్ల యజమానులు, అమ్మే వారికి కొనుగోలు చేసేవారికి కొత్తగా నిర్మాణాలు ఆలోచన ఉన్న ప్రజలకు అనుమానాలు ఉన్నందున మున్సిపాలిటీ నుండి ఎఫ్టిఎల్, బఫర్



జోన్ లలో ఉన్న వారికి స్పష్టత ఇవ్వాలని చెప్పటం జరిగింది. 1.90 లక్షలు రూపాయలు 30 లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు దుర్వినియోగంపై మాట్లాడటం జరిగింది. కాల గడ్డ శ్మశాన వాటికలో లైట్లు, నీళ్లు,స్నానపు గదులు అంతిమ సంస్కారాల కార్యక్రమ సదుపాయాలు ప్రజలకు కల్పించాలి. సిసి కెమెరాలు కెమెరాలు పట్టణంలో ఏర్పాటు చేయాలి. గుంతలు సిద్దిపేట వైపు వెళ్లే రోడ్డు వర్షం నీళ్ళతో పూర్తిగా గుంతలుగా ఐంది. ప్రమాదాలు జరుగుతున్నవి. అధికారులు స్పందించాలే సమస్య పరిష్కరించాలి.దోమల నివారణ చర్యలు చేపట్టాలి. ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ లో మాట్లాడిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రాంత ప్రజల ప్రయోజనం కోసం ఎక్స్ప్రెస్ బస్సులు ఆపడం ఏర్పాటు చేయాలే. అసంపూర్ణంగ వదిలేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేయాలని, అధ్య గ్రాండ్ హోటల్ నుండి కామారెడ్డి రోడ్ ఎంట్రీ బైపాస్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ డివైడర్ , లైట్ పనులు. మెహెర్ సాయి ఫంక్షన్ హాల్ నుండి కామారెడ్డి రోడ్ ఎంట్రీ బైపాస్ వరకు లైట్లు ఏర్పాటు చేయాలే. అవినీతికి చోటు లేకుండా ప్రజలకు జవాబు చెప్పే విధంగా మున్సిపల్ కౌన్సిల్ ఉండాలని అభివృద్ధికి సహకరిస్తామని చెప్పటం జరిగింది.

# పక్కగా భూ హక్కుల కోసం రీసర్వే



- **భూ క్రయవిక్రయాల్లో మ్యాపులను అప్డేట్ చేయాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)

పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం శివంపేట్ మండలంలోని బీక్యాతాండలో ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భూభారతి భూముల రిసర్వే గ్రామసభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఆర్డీవో ఎడి సర్వే ఎంపీడీవో గ్రామ సర్పంచ్ తో కలిసి పాల్గొన్నరూ. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..శివంపేట మండలం 1946 సంవత్సరంలో రిసర్వే అయిందని,అప్పటి నుంచి చాలా సమస్యలు ఉన్నాయన్నారు. భూమి క్రయవిక్రయాల్లో మ్యాపులను కూడా అప్డేట్ చేయాలన్నారు. గ్రామాల్లో భూ నక్షల్లో సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి, భూమికి భూధార్‌ను అందించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారం కోసమే భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి కిషన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)



నిజంపేట్ మండల పరిధిలోని నందిగామ ప్రభుత్వ పాఠశాలకు చుట్టుప్రక్క గ్రామాల నుండి నడుచుకుంటూ వస్తున్న విద్యార్థుల బాధలు చూసి చలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మంగళవారం విద్యార్థులకు 12 సైకిళ్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తొలగుతాయి విద్యార్థులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా, వారు బడికి క్రమంతప్పకుండా రావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో డ్రాపౌట్స్ (బడి మానేసే వారి) సంఖ్యను తగ్గించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయి. తెలియజేసారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకానికి చేయూత చిత్రపటానికి పాలాభిషేకం..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)




మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ పర్యాటకాభివృద్ధి కొరకు ఏకో ఫ్రెండ్లీ 12 కాటేజీల నిర్మాణానికి రూ. 7 కోట్లు మైనంపల్లి రోహిత్ రావు చోరవతో టూరిజం శాఖ టిజి టిడిసి ద్వారా సోమవారం మంజూరు చేయడం జరిగింది. మంగళవారం పాపన్నపేట మండల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచులు కార్యకర్తలు ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయం వద్ద మెదక్ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లమ్మ తల్లి కరుణతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- **చెల్మెడ కమాన్ వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ-జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం.**
- **ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)



శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని చెల్మెడ కమాన్ వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి-జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో గ్రామీణ దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం సుఖశాంతులతో, పచ్చని పంటలతో కళకళలాడాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ చంద్రం,చల్మెడ మాజీ ఎంపీటీసీ నంద్యాల.బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ బీజ్జా సంపత్, నాయకులు రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, పున్న. వెంకటస్వామి, వెల్దుర్తి. శ్రీకాంత్, ఆకుల లక్ష్మి నారాయణ,బాజా కృష్ణ, రాగుల బాబు, రాగుల రాజు, గౌడ సంఘం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన

- **జొన్నలు కొనుగోలు చేసే వరకు నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.**
- **రైతులకు మద్దతుగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆందోళన.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30: (జన సంఘర్షణ)





జొన్నలు కొనుగోలు చెయ్యకపోతే కలెక్టరేట్ వద్ద వంట వార్పు చేస్తామని రైతులు ఆందోళన చెప్పటారు. జొన్నలు కొనుగోలు చేసే వరకు నీరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు .జొన్నలు కొనేంతవరకు కలెక్టరేట్ కార్యాలయం వద్ద మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో జొన్నల కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వహిస్తుందని మండిపడ్డారు. జొన్నల కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం కనబడుతుందని దయ్యాపట్టారు. ఒక్క వైపు వర్షలు లేక జొన్నలు పోక పోయినా జొన్నలు తిరిగి వస్తున్నాయి ఏద్దేవా శారు. రైతులు జొన్నల వద్దనే రాత్రిబవళ్ళు వుంటన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన జొన్న పంటను కొనుగోలు చేయకపోతే కలెక్టర్ కార్యాలయంలో రైతుల తోటి వంట వంట వార్పు చేస్తూ ఇక్కడే ఉంటామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
01 జులై 2026

# అంకితభావంతో, క్రమశిక్షణతో, నిజాయితీ సేవలకు నిలువుటద్దం ప్రకాష్ రావు

- **జిల్లా పరిశ్రమల అధికారిగా ఆ శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి.**
- **పదవీ విరమణ మీ జీవితంలో, కొత్త ఆనందాలకు, అనుభవాలకు నాంది పలకాలి.**





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)

జిల్లా పరిశ్రమల అధికారిగా పదవి విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్ వెల్లడి. జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అంకిత భావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పరిశ్రమల శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవీ విరమణ అనేది జీవితంలో ఒక గొప్ప ఘట్టం. వారి సుదీర్ఘమైన శ్రమను,అనుభవాన్ని గుర్తించి అభినందించడానికి కొన్ని అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని, పదవీ విరమణ పొందిన జిల్లా పరిశ్రమల అధికారి తమ విధి నిర్వహణలో నిష్కళంకమైన సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలను చాటుతూ పరిశ్రమల శాఖ ప్రతిష్ఠను పెంపొందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి వారి అనుభవం, సేవా భావం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం బంధువులు,జిల్లా పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు, స్నేహితులు,పూల బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# నిజాంపేట మండలంలో కంఠారెడ్డి తిరుపతి రెడ్డి విస్తృత పర్యటన..

- **విద్యార్థులకు 12 సైకిళ్లు పంపిణీ.**
- **గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత.**
- **కార్యకర్తలను పరామర్శ.**
- **పార్టీ శ్రేయస్సుకు చివరి శ్వాస వరకు కృషి చేస్తా.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి. తిరుపతిరెడ్డి మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. నందిగామ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 12 సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు నిజాంపేట గ్రామపంచాయతీకి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. అనంతరం పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను కలిసి పరామర్శించారు. నందిగామ ప్రభుత్వ పాఠశాలలో ఇతర గ్రామాల నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తన సహకారంతో 12 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం నిజాంపేట గ్రామపంచాయతీకి తన అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మాజీ సర్పంచ్ భర్త, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త లక్ష్మీ నర్సింలు అనారోగ్యంతో ఉండటంతో ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నస్కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంగలి మల్లెయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. చల్మెడ కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూతన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేస్తానని





అన్నారు. ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిలా ఆదుకుంటామని, రానున్న రోజుల్లో పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకురావడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు అందే కొండల్‌రెడ్డి, కనకరాజు, నరేందర్, ఆకుల స్వప్న రమేష్, సొసైటీ చైర్మన్ బాబురెడ్డి, మాజీ సర్పంచులు సంగు స్వామి, నారా గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యువజన అధ్యక్షుడు మావురం రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే తొలిసారి అధికారులు రోడ్డుకెక్కడం విచారకరం

- **సింగరేణి అధికారుల పోరాటానికి బిఆర్ఎస్, టిబిజికెఎస్ పూర్తి మద్దతు: దిండిగాల రాజేందర్ స్పష్టం**
- **అధికారుల పీఆర్‌పీ చెల్లింపుల్లో కాంగ్రెస్ నిర్లక్ష్యం.. కమిషన్ల కోసమేనా?: మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ ధ్వజం**
- **సింగరేణి చరిత్రలోనే తొలిసారి అధికారులు రోడ్డుకెక్కడం విచారకరం: ఇల్లందు దీక్షా శిబిరంలో నాయకులు**
- **లాభాల సింగరేణిలో అధికారుల హక్కులను కాలరాస్తున్నారు: బిఆర్ఎస్, టిబిజికెఎస్ నేతల ఆగ్రహం**





ఇల్లందు జూన్ 30 (జన సంఘర్షణ)

ఇల్లందు సింగరేణిలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం (సింగరేణి మైనింగ్ అఫీషియల్స్ అసోసియేషన్) అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారత్ రాష్ట్ర సమితి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. ఈ పోరాటంలో అధికారులకు అండగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు. వేతన సవరణతో పాటు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్‌పి (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఇల్లందు జీఎం కార్యాలయం ఎదుట అధికారులు ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బిఆర్ఎస్, టిబిజికెఎస్ ముఖ్య నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థను వేల కోట్ల లాభాల బాటలో నడిపించడంలో అధికారుల శ్రమ, నిరంతర కష్టం ఎంతగానో ఉందన్నారు. అలాంటి అధికారులు నేడు తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కి ఆందోళనలు చేపట్టాల్సి రావడం సింగరేణి చరిత్రలోనే ఇదే మొదటిసారని ఆయన విచారం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికులతో పాటే అధికారులకు కూడా అన్ని రకాల చెల్లింపులు, పిఆర్‌పి సక్రమంగా సాగాయని దిండిగాల రాజేందర్ గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు చెల్లించాల్సిన పిఆర్‌పిని నిలిపివేసి, వారి పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రతి దాంట్లోనూ కమీషన్లకు అలవాటుపడిన ప్రభుత్వ పెద్దలు, బహుశా అధికారులకు ఇవ్వాల్సిన ఈ పిఆర్‌పి చెల్లింపుల్లో కూడా కమీషన్ల కోసం ఆశపడుతున్నారేమోనని భావించాల్సి వస్తోందని దిండిగాల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ జాప్యం వెనుక ఉన్న ఆంతర్యమేంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అధికారులు, కార్మికులు వేరు కాదని.. అందరూ ఒకే కుటుంబమని టిబిజికెఎస్ డెప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్ పేర్కొన్నారు. నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో, సకల జనుల సమ్మెలో అధికారులు సైతం క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్ర సాధనలో తమ వంతు పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారుల న్యాయమైన హక్కులను సాధించే వరకు, వారు చేసే ప్రతి పోరాటానికి భారత్ రాష్ట్ర సమితి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ న్యాయపోరాటానికి సింగరేణి కార్మికులందరూ కూడా స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు పలకాలని వారు పిలుపునిచ్చారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ హాఫర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ నబి, గాజీ, వసంతరావు, లలిత్ పాసి, గడ్డి శ్రీను, మునిగంటి శివ, బజారు సత్యనారాయణ, రామ్ లాల్ పాసి తదితరులు పాల్గొని అధికారుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

## బీసీ సంక్షేమ సంఘం నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడిగా గంధపు రాజు

కోటగిరి /జూన్/30/(జన సంఘర్షణ)

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నిజామాబాదు జిల్లా అధ్యక్షుడిగా గంధపు రాజు నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, అఖిల భారత యాదవ కార్యదర్శి తోకల రామకృష్ణ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగినది. ఈ నియామక పత్రం తీసుకున్న గంధపు రాజు, రాష్ట్ర అధ్యక్షులు అగు మేకపోతుల నరేందర్ గౌడ్ ఇండియా మాకు పత్రం అందజేశారు. అఖిల భారత యాదవ కార్యదర్శి తోకల రామకృష్ణ యాదవ్‌కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి మరియు రాష్ట్ర కార్యదర్శి అన్నగౌడ్ నారగౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్ర కమిటీ బీసీల చైతన్యం కోసం ఏ పిలుపు యిచ్చిన సక్రమంగా నిర్వయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధశీ ఆ రుణ్, సాయి విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# బాసాని నాగేశ్వరరావుకు సీఎం చంద్రబాబు భరోసా

- **నాగేశ్వరరావుతో మాట్లాడిన చంద్రబాబు.. మంగళగిరి రావాలని ముద్రగడ వంశీకి అధినేత సూచన**
- **బాసాని నాగేశ్వరరావుకు చంద్రబాబు కొండంత అండ.. కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



ఇల్లందు జూన్ 30 (జన సంఘర్షణ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాసాని నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడటం జరిగింది. “మేము అన్ని విషయాలు చూసుకుంటాం, మీరేమీ అధైర్యపడొద్దు” అని ఆయనకు నమ్మకాన్నిస్తూ, కొండంత భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిచంద్ర (హరీష్), మరియు పొగాకు జయరామ్ వంటి పెద్దలందరూ కలిసి బాసాని నాగేశ్వరరావు పరిస్థితిని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనితో స్పందించిన అధినేత, వెంటనే ఆయనతో మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా, నాగేశ్వరరావు పూర్తిగా కోలుకున్న తర్వాత ముద్రగడ వంశీ వారిని స్వయంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచినందుకు బాసాని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వారి కుమారుడు నవీన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యను అధినేత దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన ముద్రగడ వంశీ, కేతినేని హరీష్, పొగాకు జయరామ్ మరియు సర్పంచ్ చందావత్ రమేష్ బాబు లకు కూడా వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కోటగిరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

- **రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన వేడుక. ప్రారంభోత్సవం**

కోటగిరి/జూన్ 30/(జన సంఘర్షణ)





కోటగిరి మండలం ఎత్తోండ గ్రామానికి తెలంగాణ రాష్ట్ర బీసీ శాఖ, రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షేట్కార్గారు, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, నిజామాబాద్ మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర అనగా 01/07/2026 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనవేడుకల్లో పాల్గొనున్నారు. కావున ఉమ్మడి కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్, కోటగిరి మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, పాక్స్ మాజీ చైర్మన్లు, ఉమ్మడి కోటగిరి మండల పరిధి గ్రామ సర్పంచులు, కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా మా యొక్క మనవి మీ ఎత్తొండ గ్రామ సర్పంచ్. శ్వేత సూర్యకాంత్ పేర్కొన్నారు.

# రచయిత మిట్టపల్లి సురేందర్‌కు మాభూమి పురస్కార్ఢ్ అవార్డు

- **సంతోషం వ్యక్తం చేసిన డాన్స్ మాస్టర్ రాకం సంతోష్, హనుమాన్ల మధు.....**





పొతంగల్/జూన్ 30/(జన సంఘర్షణ)

మందమర్రి జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు తెలంగాణ మట్టి బిడ్డ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను చైతన్య పరచినటువంటి మిట్టపల్లి సురేందర్‌కి మాభూమి పురస్కార్ అవార్డు రావడం చాలా సంతోషమని మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్ తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధుకర్, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాహిత్య సాంస్కృతిక రంగాలకు ఆయన చేసిన సేవను గుర్తించి మాభూమి పురస్కారానికి ఎంపిక చేసిన నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ భాష సాంస్కృతి జానపద సాహిత్యాన్ని తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మిట్టపల్లి పాత్ర ఎంతో ఉందని వారు ప్రశంసించారు. 2024 సంవత్సరానికి గాను ఈ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి అర్జున్, అడ్డగూరి లక్ష్మణ్ కొండపర్తి సదానందం, వేల్పుల రమేష్, గిరి, ఉడుత సాగర్, స్టాలిన్, విజయ్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# మంజీరా నదిలో అక్రమ ఇసుక రవాణా

- **మహారాష్ట్ర తరలింపు.. పట్టింపు లేని రెవెన్యూ శాఖ**




నిజామాబాద్ బ్యూరో./జూన్ 30/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా, బోధన్ సమీపంలోని సాలురా మండల సరిహద్దులో మంజీరా నదిలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో భారీ వాహనాలకు జేసీబీలతో ఇసుక లోడ్ చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా మంజీరా నదిలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంటే, సంబంధిత శాఖ అధికారులు మామూళ్లకు ఆశపడి మాఫియాకు అండగా నిలుస్తున్నారు.

## రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

కామారెడ్డి బ్యూరో./జూన్ 30/(జన సంఘర్షణ)





మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సౌకర్యార్థం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రామారెడ్డి మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతులకు పెట్టుబడి వ్యయభారం తగ్గించడం, సాగుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతు భరోసా పథకాన్ని ప్రారంభించడం రైతాంగానికి శుభపరిణామమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేయడం వల్ల పారదర్శకతతో పాటు సకాలంలో పెట్టుబడి అందే అవకాశం కలుగుతుందని తెలిపారు.జిల్లాలో 2025-26 వానాకాలం సీజన్‌లో 10,851 మంది రైతులకు రూ.9,35,33,533 రైతు భరోసా నిధులు జమయ్యాయని, అలాగే 2025--26 యాసంగి సీజన్‌లో 10,950 మంది రైతులకు రూ.7,34,81,576 ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు.రెండు ఎకరాలు ఉన్న వారికి రైతుల ఖాతాలో ఇప్పుడు జమ అవుతాయని, మిగితా 9 రోజుల్లో జమ అవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రైతు భరోసా సాయం అందేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు, అర్హతల పరిశీలన, నిధుల జమ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## రిజర్వాయర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

వర్ని /సిద్ధాపూర్/జూన్ 30/(జన సంఘర్షణ)



హైదరాబాద్, పబ్లిక్ గార్డెన్స్‌లోని తన కార్యాలయంలో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై ఇరిగేషన్ అధికారులు జనరల్ రమేష్, అడ్మిన్ శ్రీనివాస్‌లతో సమీక్ష సమావేశం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి నిర్వహించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వేగవంతం చేయడంలో భాగంగా గత నెల 23 మే 2026న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముంపు ప్రభావిత భూములకు నష్టపరిహారం చెల్లించి అవసరమైన అనుమతులు పొందేందుకు రూ. 55.30 కోట్లను మంజూరు చేస్తూ జి.ఓ. నం. 37 ద్వారా 08 జూన్ 2026న ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగేందుకు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించిన పోచారం.

## బోధన్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు పూర్తి

- కలెక్టర్ పర్యవేక్షణలో పారదర్శకంగా ప్రక్రియ - నాలుగు పదవులకు ఏకగ్రీవంగా సభ్యుల ఎన్నిక.

బోధన్/జూన్ 30/(జన సంఘర్షణ)







బోధన్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ మంగళవారం కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా ముగిసింది. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షించారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించారు. మొత్తం 39 మంది సభ్యులకుగాను అన్ని సభ్యులు హాజరయ్యారు. కోరం నిర్ధారణ అనంతరం చేతులు ఎత్తే విధానంలో ఎన్నిక ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 12 మంది ఎంఐఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరించి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. నాలుగు కో-ఆప్షన్ స్థానాలకు 35 దరఖాస్తులు అందగా, 19 మంది సభ్యుల మద్దతుతో దండు సంగ్రామ్, మాసుల లక్ష్మి, మహమ్మద్ ఇమ్రాన్, రఫీయా బేగం కో-ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్య పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడింది. ఫలితాలను ప్రిసైడింగ్ ఆఫీసర్ జాదవ్ కృష్ణ అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతన సభ్యులకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్

పోతంగల్ జూన్30/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ దళిత, గిరిజన జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాదెపురం గంగన్న డిమాండ్ చేశారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ తరపున మా న్యాయమైన డిమాండ్లు ఆన్లైన్ ద్వారా అకిడేషన్ కార్డులకు దరఖాస్తు చేసిన దళిత, గిరిజన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడిషన్ కార్డులు మంజూరు చేయాలి. అక్రిడిషన్ స్వతంత్ర (ఫ్రీలాన్స్/ప్రింట్/ఎలక్ట్రానిక్/ డిజిటల్/యూట్యూబ్) జర్నలిస్టులుగా కార్డులకు దరఖాస్తు చేసిన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులందరికి వెంటనే అక్రిడిషన్ కార్డులు జారీ చేయాలి అర్హులైన దళిత, గిరిజన జర్నలిస్టులందరికు హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలి అర్హులైన దళిత, గిరిజన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలి. దళిత, గిరిజన జర్నలిస్టులపై జరుగుతున్న వివక్షను పూర్తిగా నిర్మూలించి సమాన న్యాయం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల అక్రెడిషన్ కమిటీలలో మా అసోసియేషన్కు చెందిన ఇద్దరు ప్రతినిధులను సభ్యులుగా నియమించాలి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రియింబర్స్మెంట్ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వెంటనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించి ఉచిత విద్య అందేలా చర్యలు తీసుకోవాలి. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, స్టూడెంట్ మెటీరియల్, యూనిఫార్సులు, అవసరమైన అన్ని విద్యా సామగ్రిని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలి. 55 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ నెలకు 20,000 పెన్షన్ అందించాలి. ప్రతి జిల్లాలో తెలంగాణ




ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేయాలి. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలి అని కమిషనరేట్ ఆఫీసుకు ముట్టడి చేయడం జరిగింది.మా డిమాండ్లను వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు అధిక సంఖ్య లో హైదరాబాద్ కు తరలి రావడం జరిగింది.

## పోలీసుల అదుపులో భారీ ఇసుక వాహనం..

- ప్రతి రోజు రాత్రి భారీ వాహనాలలో అక్రమ ఇసుక రవాణా.
- సాలూర పరిధి రెవెన్యూ పోలీస్ శాఖ నిర్లక్ష్యమేనా? .....
- పోలీస్ శాఖ సిబ్బంది మరికొందరు.. వ్యక్తుల చేతివాటం ఉందంటూ అనుమానాలు.


బోధన్/జూన్ 30/(జన సంఘర్షణ)



బోధన్ : మహారాష్ట్ర నుంచి సాలూర చెక్ పోస్ట్ మీదుగా తెలంగాణలోకి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మహారాష్ట్ర పాసింగ్ గల భారీ వాహనాన్ని బోధన్ తహసిల్దార్ విఠల్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి రెవెన్యూ సిబ్బంది బోధన్ పట్టణ శివారులో పట్టుకొని పట్టణ ఠాణాకు తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇసుక వాహనాన్ని పట్టుకున్నట్లు తహసిల్దార్ వెల్లడించారు. ప్రతి రోజు రాత్రి సమయంలో మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా సాగుతున్నట్లు తెలుస్తుంది.అక్రమ ఇసుక రవాణా అవుతున్న నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన ఎంఏ డాక్టర్ అఖీము

పోతంగల్/జూన్ 30/(జన సంఘర్షణ)



'సర్' ప్రక్రియలో భాగంగా బీఎల్ వోలు ఇంటింటికీ వస్తున్నారని.. వారికి పూర్తి వివరాలు అందజేయాలని బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త ఎంఏ హకీం అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పోతంగల్ మండల కేంద్రంలో 'సర్' ప్రక్రియను ఆయన పరిశీలించారు. బీఎల్ వోలు ఇచ్చే పత్రాలను ప్రతిఒక్కరూ తీసుకొని తమ ఓటు నమోదును సరి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకుడు జుమ్మాఖాన్, అఫ్రోజ్, సాజిద్, ఫిరోజ్, ఖాన్, ఇసుబ్ బేక్, షేక్ జునీద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


# నకిలీ నోట్లో కాదు.. నకిలీ అక్రిడేషన్ కార్డులు

- మన దినపత్రిక కథనంతో వెలుగు చూసిన నకిలీ అక్రిడేషన్ కార్డు
- పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు..
- వెలుగు చూసిన వైనం... కేసు నమోదు

బోధన్/జూన్/30(జన సంఘర్షణ)




నకిలీ నోట్లు బయటపడ్డట్లు వార్తలు ఎన్నో వెలుగు చూసాం. కానీ జర్నలిస్టులు వారి కుటుంబాలకు ఆదుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను అందజేస్తుంది. జర్నలిస్టు కుటుంబా సభ్యులకు, జర్నలిస్ట్ కు ఏదైనా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురైతే, ఎక్కడైనా కార్పొరేటర్ ఆసుపత్రిలో చికిత్స పొందడానికి ఈ అక్రిడేషన్ కార్డు ఉపయోగపడుతుంది. అంతే కాకుండా జిల్లాలో ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నారు. ఎంతోమంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని కొంతమంది పత్రికలు, యూట్యూబ్ ఛానల్ న లేకున్నప్పటికీ ఫోర్జరీ అక్రిడేషన్ కార్డులు సృష్టించి వారి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటన నిజామాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. నిజామాబాద్ జిల్లా సాలూరు గ్రామంలో పెండకర్ శ్రీనివాస్ అనే వ్యక్తి వి వన్ అనే ప్రింట్ మీడియా తో అక్రిడేషన్ కార్డు ఫోర్జరీ చేసి అక్రమాలకు తావు కల్పిస్తున్నారు. ఈయనతో పాటు మరో వ్యక్తి వి1 ప్రింట్ మీడియా పేరుతో అక్రిడేషన్ కార్డు పొంది అక్రమాలకు పాల్పడుతున్నారు. జర్నలిస్టులు అంటే అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా ఉండాల్సిన కొంతమంది జర్నలిస్టులు విద్యార్హత లేకున్నా జర్నలిస్టులు అని చెప్పుకుంటూ దోచుక తింటున్నారు. పెండేకర్ శ్రీనివాస్ అనే వ్యక్తి మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ జిల్లా సాలూరు గ్రామానికి వచ్చి అక్కడ మఖం వేసి రిపోర్టర్గా అక్రిడేషన్ కార్డులు ఫోర్జరీ చేశాడు. రాత్రి ఒంటిగంట నుంచి తెల్లవారుజామున మూడు గంటల వరకు మహారాష్ట్రకు చెందిన ఇసుక లారీలు సాలూర చెక్పోస్ట్ నుంచి దాటించడానికి ఒక్కొక్క లారీ వద్ద పదివేల రూపాయలు ముడుపులు అందుకుంటూ ఇసుక మాఫికు అండగా నిలుస్తున్నారు. గత నెల రోజులుగా మహారాష్ట్రకు చెందిన ఇసుక మాఫియా అక్కడి నుంచి ప్రతి రోజు 15 లారీలు ఇసుక లారీలు భారీ లోడుతో వయ పెగడపల్లి బైపాస్ రోడ్డు నుంచి నిజామాబాద్ కు తరలిస్తున్నారు. వీటికి పెండేకర్ శ్రీనివాస్ అనే విలేకరి




చెప్పుకుంటూ ఆ లారీల వద్ద డబ్బులు తీసుకుని చెక్ పోస్టులను దాటిస్తున్నారు. ఈ విషయాన్ని మన దినపత్రిక వెలుగులోకి తీసుకురావడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ విషయంపై నిజామాబాద్ సమాచార శాఖ అధికారిని నార్ల పద్మశ్రీ ,పెండేకర్ శ్రీనివాస్ ఫోర్జరీ అక్రిడేషన్ కార్డు పొందినట్లు వెల్లడించారు. ఆయనపై జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని. శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మరి కొంతమంది అక్రిడేషన్ కార్డులను ఫోర్జరీ చేసినట్లు అనుమానాలు ఉన్నాయని ,వాటిని పరిశీలించి అర్హత గల వారికి అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చూస్తామని సమాచార శాఖ అధికారిని నార్ల పద్మశ్రీ మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో వెల్లడించారు. ఉదయం నుంచి రాత్రి వరకు కొంతమంది నీతి నిజాయితీగా రిపోర్టర్గా పనిచేస్తూ ఒకవైపు ప్రభుత్వంకు మరొకవైపు ప్రజలకు వారధిగా ఉంటూ సేవలు చేస్తున్నాం రిపోర్టర్లకు ప్రభుత్వం ద్వారా సేవలు పొందడానికి ప్రభుత్వం విలేకరులకు అందిస్తున్న అక్రిడేషన్ కార్డులు ఫోర్జరీ చేసి వారి అక్రమాలకు వాడుకోవడం పట్ల నిజమైన రిపోర్టర్లకు సమాజంలో గుర్తింపు లేకుండా చేస్తున్నారు కొంతమంది నకిలీ విలేకరులు. అక్రమ ఇసుక దందాలో, మొరం దందాలో, రైస్ మిల్లులలో, కళ్ళు డిపోలలో, వాణిజ్య సంస్థల్లో, ప్రైవేటు విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు బ్లాక్ మెయిల్ చేసి పెద్ద ఎత్తున దండుకుంటూ ఆస్తులు పెంచుకుంటున్నారు కొంతమంది నకిలీ విలేకరులు. ఇప్పటికే బిక్కనూరులో వైద్య శాఖలో పనిచేస్తున్న వైద్యురాలకు ఇబ్బందులకు గురిచేసిన ఇద్దరి విలేకరులపై కేసు నమోదయింది. ఇది ఇలా ఉంటే ఏకంగా అక్రిడేషన్ కార్డులే ఫోర్జరీ చేస్తూ అధికారులకు బెదిరిస్తూ దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి అయితే చాలు నకిలీ విలేకరులు కార్లు వేసుకొని అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు రోడ్లపై తిరుగుతూ బియ్యం లారీలను, ఇసుక లారీలను, పట్టుకుని వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున డబ్బులు దండుకుంటున్నారు నకిలీ విలేకరులు. దీనివల్ల సమాజంలో నీతి నిజాయితీగా పనిచేస్తున్న విలేకరులకు గుర్తింపు లేకుండా పోతుంది. సమాజంలో ఒకప్పుడు విలేకరి గ్రామానికి వచ్చిందంటే వారి సమస్యలన్నీ వెల్లడించేవారు. ప్రస్తుతం విలేఖరి గ్రామానికి వెళ్తే ప్రజాప్రతినిధులు, అధికారులు దూరంగా పెడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో మఖం వేసి ఉద్యోగులకు వారి విధులు నిర్వహించకుండా అడ్డు తగులుతున్నారు. ఏమైనా అంటే మేము విలేకరులం ఆఫీసులకు రావద్దా అంటూ ఎదుటి ప్రశ్న వేస్తూ వేయడం పట్ల అధికారులు కూడా మౌనంగా ఉండి పోతున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి నకిలీ విలేకరులను పట్టుకొని వారికి కఠినంగా శిక్షించాలంటూ ప్రజల నుంచి విజ్ఞప్తులు వెల్లాడవుతున్నాయి.

# చెక్ పోస్ట్ అడ్డాగా ఓ యూట్యూబ్ విలేకరి ఇసుక భారీ లారీల పాసింగ్

- ఒక్కొక్క లారీకి 10000 రూపాయలు ముడుపులు
- బైపాస్ రోడ్డు మీదుగా నిజామాబాద్‌కు మహారాష్ట్ర ఇసుక లారీలు
- రోజుకు 15 లారీలు చొప్పున నిజామాబాద్కు తరలింపు....
- సోమవారం రాత్రి బోధన్ తాసిల్దార్ మహారాష్ట్ర లారీ పట్టివేత ...
- అసలు బాగోతం వెలుగులోకి
- ఇక్కడ ఉన్నమాజీ మంత్రి ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఇలా కలలో ఇసుక మాఫియా దోపిడి సార్ ఇది చూడు కొద్దిగా అక్రమ మాఫియా ఇసుక రవాణా
- ఈ అక్రమిస్తామోపేదారులు అధికారుల లీడర్ పేర్లు ఖరాబ్ చేస్తున్నారు ఇప్పటికైనా ఇలాంటి వ్యక్తులపై ఎమ్మెల్యే నిగా పెట్టాలి....






**నిజామాబాద్ బ్యూరో./జూన్30/(జన సంఘర్షణ)** పేరుకు యూట్యూబ్ విలేఖరి చెప్పుకుంటూ అక్రమ దందాకు తెర లేపుతున్నారు. సమాజంలో కొనసాగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టవలసిన ఆ విలేకర అక్రమ సంపాదన కోసం మహారాష్ట్ర నుంచి భారీ ఎత్తున తరలివస్తున్న ఇసుక లారీలకు అండగా నిలుస్తున్నారు. సాలూర చెక్పోస్ట్ వద్ద ఆ లారీలో పాసింగ్ చేసే బాధ్యత ఆ యూట్యూబ్ ఛానల్ విలేకరి తీసుకున్నారు. ఒక్కొక్క లారీకి 10000 రూపాయలు చొప్పున వసూలు చేస్తూ ఆ లారీలను చెక్ పోస్ట్ అధికారులు పట్టకుండా పంపడానికి కీలక సూత్రధారిగా పనిచేస్తున్నారు. సాలురా నుంచి మొదలైన ఈ లారీలు బైపాస్ మీదుగా నిజామాబాద్కు చేరుకుంటున్నాయి. భారీ ఎత్తున ఇసుక దందా కొనసాగుతుంటే ఒకవైపు రెవిన్యూ శాఖ, మరొకవైపు పోలీస్ శాఖ కన్నెత్తి చూడడం లేదు. ఎందుకంటే ఈ శాఖలకు పెద్ద ఎత్తున మహారాష్ట్ర ఇసుక మాఫీ ద్వారా డబ్బులు అందడమే దీనికి కారణం. దీనికి తోడు యూట్యూబ్ ఛానల్ విలేకరి ఈ అక్రమ దందాకు సహకరించడంతో గత పక్షం రోజులుగా ప్రతిరోజు 15 లారీలు భారీ ఎత్తున ఇసుక లోడులు తీసుకొని అక్రమంగా నిజామాబాద్కు తరలిస్తున్నారు.సాలూర అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను అడ్డాగా మలుచుకొని ఓ యూట్యూబ్ విలేకరితో పాటు లోకల్ ఛానల్ రిపోర్టర్ మహారాష్ట్ర ఇసుక వ్యాపారులతో చేతులు కలిపి టారస్ భారీ వాహనాలలో ఇసుకను అక్రమంగా మహారాష్ట్ర నుంచి తెలంగాణకు పాస్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. సోమవారం బోధన్ తహసిల్దార్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక భారీ వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఇసుక వాహనాల పాసింగ్ వ్యవహారం బట్టబయలు అయింది. పోలీస్, రెవెన్యూ మైనింగ్ అధికారులు మౌనంగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు తీవ్ర అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఇతర ప్రాంతాల అధికారులు, సిసిఎస్ పోలీసులు స్పందించే వరకు స్థానిక అధికారులు, పోలీసులు స్పందించకపోవడం పట్ల వారి పనితీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ రైతాంగానికి పండుగ రోజు...

- ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులు విడుదల
- రైతు శ్రేయస్సు తమ ప్రభుత్వం లక్ష్యం






**హైదరాబాద్/జూన్ 30/(జన సంఘర్షణ)** తెలంగాణ రైతాంగానికి పండుగ రోజు. చెప్పిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేసింది. హైదరాబాద్ శిల్పకళా వేదికగా జరిగిన రైతు భరోసా సదస్సులో ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి కంప్యూటర్ మీట నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. వచ్చే 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లను విడుదల చేయాలన్న సంకల్పంతో తొలి విడతగా 41.37 లక్షల రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడానికి వీలుగా రూ. 2,482.02 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1600 రైతు వేదికల ద్వారా రైతాంగం ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నిధులను విడుదల చేశారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "రాష్ట్రానికి సంబంధించి గడిచిన 30 నెలలుగా సమాజంలో గౌరవం పెంచుకుంటూ విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించుకుంటూ వెళుతున్నాం" అని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ప్రజా ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆ రంగానికి చేసిన ఖర్చు గణాంకాలను ముఖ్యమంత్రి రైతులకు వివరించారు. "గడిచిన 30 నెలల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 1.75 లక్షల కోట్లను ఖర్చు చేశాం. వచ్చిన మొదటి ఏడాదిలోగా 25.35 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రూ. 20,677 కోట్ల రుణాలను మాఫీ చేశాం. గత ప్రభుత్వంలో బకాయి పడిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా నిధులను చెల్లించాం. రూ. 10 వేలు ఉన్న రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచాం. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 27 వేల కోట్ల పైచిలుకు రైతు భరోసా నిధులు జమ చేశాం. తాజాగా ఇప్పుడు జమ చేయబోయే నిధులతో కలిపి రైతు భరోసా కింద 36 వేల కోట్లు చెల్లించాం. పండించిన పంటలకు బోనస్‌గా రూ. 4 వేల కోట్లు, వ్యవసాయ పనిముట్ల కోసం రూ. 2 వేల కోట్లు, బీమా కోసం రూ. 3.5 వేల కోట్లు చెల్లించాం. గడిచిన రెండున్నరేళ్లలో వడ్ల కొనుగోలు కోసం రూ. 80 వేల కోట్లకుపైగా చెల్లించాం. రైతులు తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతికేలా వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. గత ప్రభుత్వంలో పదేళ్లలో రూ. 1.6 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ప్రజా ప్రభుత్వం 30 నెలల కాలంలో రూ. 1.75 లక్షల కోట్లు వ్యవసాయంపై ఖర్చు చేసింది. వ్యవసాయ రంగానికి సగటున నెలకు రూ. 6 వేల కోట్లు ఖర్చు పెట్టాం. గతంలో రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు" అని విడమరిచి చెప్పారు. "30 నెలల కాలంలో ప్రజాప్రభుత్వం చేసిన పనులపై శాసనసభ వేదికగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన 30 నెలల్లో ఎదురవుతున్న ఎన్నో సమస్యలను అధిగమిస్తూ పరిష్కారాలను చూపిస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను 6 దశాబ్దాలు పాలించిన ముఖ్యమంత్రులు చేసిన అప్పు రూ. 69 వేల కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 69 వేల కోట్ల అప్పు ఉంటే, 2014 నుంచి ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి అయిన అప్పు రూ. 8.11 లక్షల కోట్లు. ధనిక రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే మళ్లీ లేవడానికి వీలులేకుండా అప్పుల ఊబిలో ముంచారు. అందుకే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థిక పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రం విడుదల చేసి వివరాలను ప్రజల ముందు పెట్టాం. ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో జీతాలు చెల్లించే పరిస్థితి. మొదటి తారీఖున జీతం ఇవ్వకపోతే ఉద్యోగులకు యజమానిపై భరోసా ఉండదు. కష్టమైనా సరే మొదటి తారీఖున ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. తెలంగాణ 2.88 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి దేశంలనే నంబర్ 1గా నిలిచింది. కాళేశ్వరం నుంచి చుక్కనీరు వాడకుండా ఈ ఉత్పత్తి సాధించారు" అని ముఖ్యమంత్రి తెలిపారు. "జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల్సి వస్తుందని పదవీ విరమణ వయసు పెంచారు. తద్వారా ఇప్పుడు పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సంబంధించి మరో వెయ్యి కోట్లు భారం పడింది. సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ అన్నింటిలోనూ అప్పులు చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆర్టీసీ లాభాల బాట పట్టించాం. 11 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా వెయ్యి బస్సులను మహిళా సంఘాలకు అప్పగించి యజమానులను చేశాం. జిల్లాల్లో మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తున్నాం. అనేక మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నదే ఉద్యోగాల కోసం. ప్రజాప్రభుత్వం 70 వేల ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసింది" అని చెప్పారు. "కొన్ని విషయాలు మాట్లాడొద్దని కొంతమంది సలహా ఇచ్చారు. కానీ ఉన్నది ఉన్నట్టు చెబుతా. ఏం ఉన్నదో అదే చెప్తా. చేసేదే చెప్తా. చెప్పిందే చేస్తా. కుండబద్ధలు కొట్టినట్టు చెబుతా. మాట మాట్లాడితే దానిపై నిలబడుతా. అబద్ధాల పునాదులపై ఈ ప్రభుత్వాన్ని నడపలేం" ముఖ్యమంత్రి నిర్మొహమాటంగా చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులను అప్రమత్తం చేశారు. "కాలాలు మారుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా ఈసారి వర్షాలు పడవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. అందుకే పంట మార్పిడి చేయాలని చెబుతున్నాం. రైతుల కష్టాలేంటో తెలిసిన వాళ్లం. అందుకే అప్రమత్తంగా ఉండాలని చెప్పాం. కొందరు దాన్ని కూడా తప్పుబడుతున్నారు" అని అన్నారు. "కుదుటపడేందుకు కొంత సమయం పడుతుంది. 30 నెలలు కష్టపడి పరిస్థితులను ఒక కొలిక్కి తెచ్చాం. ఈ ప్రభుత్వం ప్రజలది. మహిళలది. నిరుద్యోగ యువకులది. రైతులది. దీనికి కంచె వేసి కాపాడుకునే బాధ్యత రైతులది" అని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.



# బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 779 క్రెడిట్ ఆఫీసర్ పోస్టులు..

- జూలై 20 వరకు దరఖాస్తులకు అవకాశం



Bank of India BOI

Star House, Plot C-5, "G" Block, Bandra-Kurla Complex, Bandra (East), Mumbai 400 051

Recruitment of Credit Officers in GBO stream

Project No. 2026-27/01 Notice dated 01.06.2026

BANK OF INDIA, a leading Public Sector Bank having Head Office in Mumbai, invites applications for recruitment of Officers as mentioned below

| | |
|---|---|
| Submission of On-line application commencing from | 30.06.2026 |
| Last date for submission of On-line application | 20.07.2026 |
| Relevant date for Age and Qualification | 01.06.2026 |
| Tentative Date of Online Examination | Will be advised separately |

A. DETAILS OF THE POST / VACANCIES / RESERVATIONS:

| Post | Scale | SC | ST | OBC | EWS | GEN | TOTAL | HI | VI | OC | ID | Age as on 01.06.2026 Min | Max |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Credit Officers (GBO Stream) | MMGS-II | 102 | 52 | 180 | 69 | 274 | 677 | 7 | 7 | 7 | 6 | 25 | 32 |
| | MMGS-III | 10 | 5 | 16 | 8 | 22 | 61 | 1 | 1 | | | 28 | 38 |
| | SMGS-IV | 6 | 2 | 9 | 3 | 21 | 41 | | | 1 | 1 | 32 | 45 |
| Total | | 118 | 59 | 205 | 80 | 317 | 779 | 8 | 8 | 8 | 7 | | |

(Columns SC–TOTAL: Category wise distribution of vacancies; HI–ID: Out Of which)

*Note: Total 779 Vacancies include 475 unfilled vacancies of previous recruitment exercise Project 2025-26/01 dated 01.11.2025.

Note: The number of vacancies and reserved vacancies is provisional and may vary according to the actual requirement of the Bank.

The designation / name of the posts is only indicative as per respective scale and same does not intend to confer any special advantages to the selected candidate. The bank reserves the right to change the name of post / designation at any time without notice.

**హైదరాబాద్/జూన్ 30/(జన సంఘర్షణ)** బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026-27 నియామక ప్రక్రియలో భాగంగా మొత్తం 779 క్రెడిట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ జూన్ 30, 2026 నుంచి ప్రారంభమై జూలై 20, 2026 వరకు కొనసాగనుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసి, సంబంధిత బ్యాంకింగ్ అనుభవం కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ ,,3 .64,820 నుంచి రూ ,,5.1,20,940 వరకు వేతనం అందించనున్నారు. అభ్యర్థుల ఎంపికను ఆన్లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా నిర్వహిస్తారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్సైట్ https://bankofindia.bank.in/career/recruitment-notice లోని ఝుతీవవతీం విభాగాన్ని సందర్శించి పూర్తి నోటిఫికేషనన్ను పరిశీలించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

# వ్యాపారిని హత్య చేసి పూడ్చిపెట్టిన నిందితుల అరెస్ట్

- షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ

**రంగారెడ్డి/షాద్‌నగర్, జూన్ 30/(జన సంఘర్షణ)**



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించిన వ్యాపారవేత్త మహ్మద్ హాజీ హత్య కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. వ్యాపారిని దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు షాద్‌నగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) లక్ష్మీనారాయణ వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సీతారాం ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త మహ్మద్ హాజీ (35) ఈ నెల 22వ తేదీన అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. దీనిపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, విచారణలో భాగంగా బిజినపల్లి గ్రామానికి చెందిన పానుగంటి అరవింద్ జీ (36), వీరకారి శివాజీ (35)లను అనుమానితులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.భూవ్యాపార లావాదేవీలు, పాత ఆర్థిక విభేదాల నేపథ్యంలోనే ఈ దారుణ హత్య జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులిద్దరూ పథకం ప్రకారం మహ్మద్ హాజీని కారులో తీసుకెళ్లి హతమార్చారని ఏసీపీ తెలిపారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని షాద్‌నగర్ సమీపంలోని ట్రూ ల్యాండ్‌మార్క్-9ఈఎక్స్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని ఒక ఖాళీ స్థలంలో పూడ్చిపెట్టినట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. జూన్ 29న నిందితులను పూర్తిస్థాయిలో విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారని, వారిచ్చిన సమాచారం, సూచనల మేరకు ఘటనా స్థలానికి చేరుకుని పూడ్చిపెట్టిన మహ్మద్ హాజీ మృతదేహాన్ని వెలికితీసి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. ఈ హత్యకు ఉపయోగించిన కారుతో పాటు మూడు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసును చాకచక్యంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన అధికారులను, సిబ్బందిని షాద్‌నగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ (డీసీపీ) ప్రత్యేకంగా అభినందించారు. కాగా, అరెస్ట్ చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు.

# హంగర్గా ఫారం గ్రామంలో భూమి వివాదం





**పోతంగల్/జూన్ 30/(జన సంఘర్షణ)** పోతంగల్ మండలంలోని హంగర్గా ఫారం గ్రామంలో,భూమి వివాదం పోలీస్ స్టేషన్ కు చేరిన పై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ కు ఆశ్రమించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, కొందరు గ్రామపంచాయతీకి సంబంధించి నటువంటి, క్రీడా ప్రాణంగంని కబ్జా చేసినట్లు పోలీస్ స్టేషన్కు ఫిర్యాదుకు వెళ్లారు. అదేవిధంగా సదరు వ్యక్తి ఆ భూమిపై నాకు అన్ని విధాల హక్కులు ఉన్నాయని అన్నారు. భూమి పట్టా పాస్ బుక్ కూడా ఉందని వెల్లడించారు. ఆయన ఆ భూమిని పంట పొలంగా మార్చినందుకు, గ్రామస్తులందరూ కలిసి భూమిని చదరు చేశారు. ఘటన స్థలానికి పోలీసు సిబ్బంది చేరుకొని అన్ని విధాలుగా పంచనామ నిర్వహిస్తామని వెల్లడించారు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
01 జులై 2026

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- బందోబస్తు సిబ్బందికి జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల, సమగ్ర బ్రీఫింగ్





**మనుబోలు. 30.6.2026 జన సంఘర్షణ**

జులై 1న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు "పెన్షన్ పంపిణీ " పథకంలో భాగంగా ఎస్. పి. ఎస్. ఆర్.నెల్లూరు జిల్లా,చిల్లకూరు మండలంలోని పునపర వారి పాలెం గ్రామంలో నిర్వహించనున్న పర్యటనను పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల, బందోబస్తు విధుల్లో పాల్గొననున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికిమంగళవారం సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. పర్యటనకు సంబంధించిన పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లను వివరంగా తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి బాధ్యతలను స్పష్టంగా వివరించారు. జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, అందుకు అనుగుణంగా ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన నియంత్రణలు అమలు చేయాలని ఆదేశించారు. వీవీఐపీ కాన్వాయ్ సురక్షిత ప్రయాణం కోసం, హెలిపాడ్ నుండి, ప్రజా వేదిక వరకు రూట్ బందోబస్తు, కీలక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల పార్కింగ్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహకారంతో యాంటీ సబోటేజ్ చెకింగ్, రోడ్ ఓపెనింగ్ పార్టీ (ఆర్. ఓ. పి ), కూంబింగ్ చర్యలను క్షుణ్ణంగా నిర్వహించాలని తెలిపారు. డ్యూటీకి హాజరయ్యే ప్రతి అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమకు కేటాయించిన పాయింట్లలో పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పూర్తి యూనిఫారంలో ఐడీ కార్డులతో విధులకు హాజరుకావాలని సూచించారు. అనంతరం బందోబస్త్ అధికారులుతో కాన్వయ్ ట్రయల్ రన్ నిర్వహించినారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మొత్తం 620 మంది అధికారులు మరియు పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి. గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) శ్రీమతి సి.హెచ్. సౌజన్య గారు, ఇూ+ అడిషనల్ ఎస్.పి. శ్రీ శ్రీనివాస రావు గారు, అడిషనల్ ఎస్.పి. (ఎ. ఆర్ )శ్రీ పాపా రావు ,ఎస్. ఎస్. జి )డి.ఎస్.పీ. శ్రీ వెంకటేశ్వర గ గూడూరు ఇంచార్జి డి.ఎస్.పి. శ్రీ గిరిధర్,, నెల్లూరు రూరల్ డి. ఎస్. పి ఘట్టమనేని శ్రీనివాస రావు, వి వి రమణ కుమార్, శ్రీ చంద్ర మోహన్, రమణ కుమార్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# భక్తుల కోర్కెలు తీర్చే పవిత్ర స్థలం బారా షహీద్ దర్గా

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**నెల్లూరు జిల్లా జన సంఘర్షణ:** రొట్టెల పండుగ ముగింపు వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యురాలు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు అద్భుత ఏర్పాట్లు చేసిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు జిల్లా యంత్రాంగానికి అభినందనలు నెల్లూరు బారా షహీద్ దర్గాల ఐదు రోజుల రొట్టెల పండుగ మంగళవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలో ఉన్న బారా షహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ ఎంతో పవిత్రమైన పండుగని కొనియాడారు. ఈ పండుగకు దేశ, విదేశాల నుంచి, అలాగే రాష్ట్రం నలుమూలల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. భక్తులు తమ కోరికలు నెరవేరితే, లేదా ఏవైనా కోరికలు ఉంటే ఇక్కడ రొట్టెలు వదలడం, పట్టుకోవడం చేస్తుంటారని తెలిపారు. ఈ సంప్రదాయంపై ఉన్న బలమైన నమ్మకం వల్లే ఏటా లక్షల మంది భక్తులు ఈ పండుగకు వస్తున్నారని, తాను కూడా గత 20 సంవత్సరాలుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు పొందుతున్నానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గుర్తుచేసుకున్నారు. పండుగకు భారీగా తరలివచ్చే భక్తులకు ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా ఉండేలా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అలాగే జిల్లా యంత్రాంగం, దర్గా కమిటీ సభ్యులు, సేవలు అందించిన అందరికీ ఆమె తన ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఏటా ఈ పండుగను ఇంకా ఘనంగా జరపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని, అందరి కుటుంబాలకు మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. రొట్టెల పండుగ చివరి రోజున రాష్ట్రం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్ గారితో కలిసి తాను రొట్టెలు మార్చుకున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అక్కస్సుతోనే.. వైసీపీ "మామిడి" డ్రామాలు

- టోకెన్లు ఇవ్వలేదనే "బ్లాక్మెయిలింగ్ ధర్నాలు"
- రెండేళ్లుగా మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నది కూటమి ప్రభుత్వమే
- చిత్తశుద్ధి ఉంటే మీ నాయకుడు పెద్దిరెడ్డి పరిశ్రమ వద్ద ధర్నాలు చేయండి
- చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, మురళీమోహన్

**చిత్తూరు జూన్ 30 జన సంఘర్షణ**

రైతులను అన్ని విధాలఆదుకుంటూ, తోతాపురి మామిడికి రూ.4 మద్దతు ధరను ముందుగానే ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కస్సుతోనే వైసీపీ మామిడి కాయల డ్రామాలు ఆడుతోందని చిత్తూరు. పూతలపట్టు. ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్. కలికిరి మురళీమోహన్. విమర్శించారు. కూటమి నాయకులతో కలిసి మంగళవారం చిత్తూరు ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులను ఆదుకోవాలనే మంచి ఉద్దేశంతో గడిచిన రెండేళ్లుగా తోతాపురి మామిడికాయలకు రూ.4 మద్దతు ధర ఇస్తున్నారని, ఈ విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తించుకోవాలన్నారు. చిల్లర వేషాలు వేస్తూ రైతులను రెచ్చగొట్టే పనులు మానుకోవాలన్నారు. రైతులకు, ప్రజలకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి దిష్టి తగులుతోందని.. ప్రభుత్వానికి దిష్టితగలకుండా నల్లచోక్కాలతో వచ్చామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ మామిడికి మద్దతు ధర ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులే కాకుండా అరటి, మిర్చి, పొగాకు రైతులను ఆదుకుందన్నారు. అన్నివేళలా మామిడి రైతులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని.. ఆ మేరకు మామిడి గుజ్జు పరిశ్రమలను సందర్శించి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమల వద్ద బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మూడు నియోజకవర్గాల పరిధిలోని మార్కెట్ కమిటీ సభ్యులు అన్ని గుజ్జు పరిశ్రమల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ఇదే సమయంలో క్రిష్ణగిరి ప్రాంతం నుండి ఎక్కువ మామిడికాయలు వస్తున్నాయని రైతులు ఫిర్యాదు చేశారని, ఈ విషయం పైనా అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పని చేస్తామన్నారు. కేవలం ప్రభుత్వానికి మంచి పేరు వస్తున్న విషయాన్ని జీర్ణించుకోలేకకుట్రతో వైసీపీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. తమకు రోజా టోకెన్లు ఇవ్వలేదని.. బెదిరింపు ధోరణితో ఒకే పరిశ్రమ వద్ద ధర్నాలు చేస్తున్నారని ఈ విషయం రైతులకు అందరికీ




తెలుసన్నారు. వైసీపీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మాజీ మంత్రి పెద్దిరెడ్డి చెందిన మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద ధర్నా చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర తీసి ఇవ్వాలన్నారు. రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అధికారులను సమన్వయం చేసుకొని ప్రతి పరిశ్రమ వద్ద అధికారుల పర్యవేక్షణలో రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. సీజన్ ముగిసేనాటికి ప్రతి రైతు నుంచి ప్రతి మామిడి కాయను కొనుగోలు చేయిస్తామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం రైతుల పక్షాన నిలబడి పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలోతెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్, మోహన్ రాజ్, నీరజాక్షుల నాయుడు, ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగలి పట్టి పొలం దున్ని.. వేరుశనగ విత్తనాలు వేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు జూన్ 30 జన సంఘర్షణ**



రైతుల పక్షాన నిలబడుతున్నది రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. రైతుల తొలి వ్యవసాయ పండుగ.. ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం గుడిపాల మండలం బసవాపల్లి పంచాయతీ గుర్రాలమిట్ట గ్రామంలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. సంప్రదాయ ప్రకారం రైతులతో కలిసి ఎద్దులకు పూజ చేసి,నాగలి పట్టి పొలం దున్నారు. రైతులతో కలిసి వేరుశనగ విత్తనాలు పొలంలో వేశారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలా ఏళ్ల తర్వాత నాగలి పట్టి పొలం దున్నడం, మట్టి వాసన పీల్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. తొలకరి జల్లులు.. ఏరువాక పున్నమి సందర్భంగా వ్యవసాయ పనులు ప్రారంభించడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని సందర్భాల్లో రైతులకు అండగా నిలుస్తుందన్నారు. సకాలంలో విత్తనాలు సరఫరా చేయడం, పెట్టుబడి నిధులు రైతుల అందించడం జరిగిందన్నారు. దేశంలోఎక్కడా లేని విధంగా మామిడి రైతులను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. పాడైన తుంగభద్ర గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమన్వయంతోప్రారంభించారని, రైతుల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అవగాహన పెంచుకొని పంటలపండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఏడీఏ ఉమ, వ్యవసాయ అధికారులు వేణుగోపాల్. సంగీత, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, కూటమి నాయకులు గురజాల చెన్నకేశవుల నాయుడు, ధనసింగ్, బాల సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలాజీ నాయుడు, ప్రతాప్ నాయుడు, గోళ్ల హేమాద్రి నాయుడు, శరత్, దీపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం బారాషహీద్ దర్గా

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.
- భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, సర్వమత సామరస్యానికి ప్రతీకగా నెల్లూరు రొట్టెల పండుగ.
- బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి ఆనం

**మనుబోలు. 30.6.2026 జన సంఘర్షణ**

ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం బారాషహీద్ దర్గా అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం సాయంత్రం నెల్లూరులోని చారిత్రాత్మక బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బారాషహీదులను దర్శించుకుని దేశ ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం బారాషహీద్ దర్గా అని పేర్కొన్నారు. భిన్న మతాలు, భిన్న సంప్రదాయాలు, భిన్న సంస్కృతులు కలిగిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర గౌరవం, సోదరభావాన్ని చాటుకునే అపూర్వ ఆధ్యాత్మిక ఉత్సవం రొట్టెల పండుగ అని అన్నారు. భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దేశమని, ఆ గొప్ప సంస్కృతికి ప్రతిబింబమే నెల్లూరులో జరిగే రొట్టెల పండుగ అని మంత్రి పేర్కొన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు తదితర అన్ని మతాలకు చెందిన భక్తులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఒకే చోట చేరి రొట్టెలను మార్చుకోవడం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం కేవలం ఆధ్యాత్మిక విశ్వాసానికి మాత్రమే పరిమితం కాకుండా, సర్వమత సౌభ్రాతృత్వానికి, సామాజిక ఐక్యతకు, మానవ విలువలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. మతం ఏదైనా మనుషులందరూ ఒక్కటేనని, పరస్పర ప్రేమ, గౌరవం, సహజీవనమే భారతీయతకు మూల సూత్రమని ఈ పండుగ ప్రపంచానికి చాటి చెబుతోందని తెలిపారు. గతంలో కొన్ని వేల మంది భక్తులతో ప్రారంభమైన ఈ ఉత్సవం నేడు లక్షలాది మంది పాల్గొనే మహోత్సవంగా రూపాంతరం చెందడం ఈ పండుగ విశిష్టతకు నిదర్శనమన్నారు. దివంగత ఆనం వివేకానంద రెడ్డి హయాం నుంచే బారాషహీద్ దర్గా అభివృద్ధికి తమ కుటుంబం కృషి చేస్తోందని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ కూటమి నాయకులు, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతో రొట్టెల పండుగ మరింత వైభవంగా నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. ఈ గొప్ప సంప్రదాయం తరతరాల పాటు ఇలాగే కొనసాగుతూ మతసామరస్యానికి, జాతీయ ఐక్యతకు మార్గదర్శకంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# మంజీరా నదిలో అక్రమ ఇసుక రవాణా

- మహారాష్ట్ర తరలింపు.. పట్టింపు లేని రెవెన్యూ శాఖ


**నిజామాబాద్ బ్యూరో./జూన్ 30/ జన సంఘర్షణ**



నిజామాబాద్ జిల్లా, బోధన్ సమీపంలోని సాలురా మండల సరిహద్దులో మంజీరా నదిలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో భారీ వాహనాలకు జేసీబీలతో ఇసుక లోడ్ చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా మంజీరా నదిలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంటే, సంబంధిత శాఖ అధికారులు మామూళ్లకు ఆశపడి మాఫియాకు అండగా నిలుస్తున్నారు.

## పూతలపట్టు సీఐ తిమ్మయ్యను కలిసిన టిడిపి నేతలు

**పూతలపట్టు జూన్ 30 జన సంఘర్షణ)**




పూతలపట్టు సీఐగా బాధ్యతలు తీసుకున్న తిమ్మయ్యను మంగళవారం పూతలపట్టు టిడిపి టిడిపి నేతలు కలిశారు. కలిసిన వారిలో పూతలపట్టు టిడిపి కన్వీనర్ దొరబాబు చౌదరి. మాజీ కన్వీనర్ చంద్రమౌళి. నాయకులు గంగారపు గోపి. ఎల్ బి ఐ లోకేష్ రెడ్డి. చిరంజీవి నాయుడు తదితరులు ఉన్నారు.

## కాణిపాకం వరసిద్ధిని సేవలో సంగీత దర్శకుడు కోటి



**కాణిపాకం జూన్ 30(జన సంఘర్షణ**

ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, (కోటేశ్వరరావు) మంగళవారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు.

## కాణిపాకం దేవస్థానం గో సంరక్షణకు ఎన్ఆర్ఐ భక్తులు 1,838 కెనడా డాలర్లు

**కాణిపాకం జూన్ 30 జన సంఘర్షణ**



ఎన్నారై భక్తుడు నాగేంద్ర దేవస్థానం కానిపాకం గోసంరక్షణ ట్రస్ట్ కి 1,838 విదేశీ కెనడా డాలర్లు విరాళం చెక్కు సుమారు విలువ 1,25,000/-రూపాయలు, అందించాడు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ నందు చిత్తూరు టు డిపోలో డ్రైవర్ అండ్ మెకానిక్ గా 31 సంవత్సరాలు పనిచేసిన బి.రమేష్ దంపతులకు వీడ్కోలు పలికిన అధికారులు






**బంగారుపాలెం జూన్ 30.. జన సంఘర్షణ**

బంగారుపాలెం మండల కేంద్రంలోని. కాటప్పగారి పల్లి పంచాయతీ అదే గ్రామానికి చెందిన బి.రమేష్ ఏపీఎస్ఆర్టీసీ చిత్తూరు టు డిపో నందు మొట్టమొదటిగా డ్రైవర్ గా పనిచేసే ఆరోగ్యం సహకరించక పోవడంతో తదుపరి అదే డిపోలో మెకానిక్ గా పనిచేసి 31 సంవత్సరాల తర్వాత జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో టు డిపో మేనేజర్ రూపవతి, అరుణ కుమారి, సీఐ మెకానిక్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలతో, పూలమాలతో రమేష్ వారి దంపతులు మేనక ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి రమేష్ బంధువులు, వారి స్నేహితులు అనుచరులు రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, చివరలో తన ఆరోగ్యం సహకరించకపోయిన 31 సంవత్సరాలు ఆర్టీసీకి సేవలు అందించినందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.

# డిజిటల్ లిటరసీకి సర్వీస్ ప్రొవైడర్లు సహకారం అందివ్వాలి

- **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**



**కుప్పం,జూన్ 30 జన సంఘర్షణ):**


రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ లిటరసీకి కూడా సర్వీసు ప్రొవైడర్లు సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, సంజీవని పథకం సహా వివిధ టచ్ పాయింట్ ల సేవల్ని సమర్థంగా వినియోగించుకునేలా ఈ డిజిటల్ లిటరసీ ఉపకరిస్తుందన్నారు. ప్రజలను డిజిటల్ లిటరేట్లుగా మారిస్తే మొబైల్ ఫోన్ ద్వారా ఎక్కువ సేవలు అందించేందుకు అస్కారం ఉంటుందన్నారు. త్వరలో ఏఐ ఆగ్రానమిస్ట్, ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్ లాంటి వేర్వేరు సేవల్ని వినియోగదారులు ఉపయోగించుకునేందుకు అవకాశం ఉందని వివరించారు. కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకూ పూర్తి మొబైల్ కవరేజి అందిస్తున్నట్టు తెలిపారు.మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్లు, కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏపీ వ్యాప్తంగా కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా మరిన్ని సెల్ టవర్లను ఏర్పాటు చేయాలని వివిధ కంపెనీల ప్రతినిధులకు సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30,694 సెల్ టవర్లు ఉన్నాయని.. మరో 2310 సెల్ టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం అవసరమైన మేరకు సర్వీసు ప్రొవైడర్లకు ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని తెలిపారు. వంద రోజుల్లో సెల్ టవర్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.సమాచార నెట్వర్క్ అంశంలో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ నెట్వర్క్ ను ఏర్పాటు చేయటం ద్వారా సమాచార వ్యవస్థలో లాస్ట్ మైల్ కనెక్టివిటీ దిశగా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. కమ్యూనికేషన్ నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో కమ్యూనికేషన్ నెట్వర్క్ పై సీఎం వివిధ సర్వీసు ప్రొవైడర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మొబైల్ కవరేజి విషయంలో సర్వీసు ప్రొవైడర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం చెప్పారు.

# ఆ మూడు శాఖలు ఏమి చేస్తున్నాయో..?

- **గ్రావెల్ క్వారీల వైపు... వారు చూపు పెట్టరేమి..?**

**సత్యవేడు జూన్ 30జన సంఘర్షణ :**

సత్యవేడు నియోజకవర్గం నుంచి అక్రమ మట్టి తరలింపు జోరుగా సాగుతున్నాయి. ఈ కారణంగా ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో 22 గ్రామాలు నిత్యం ఇబ్బందులు గురవుతున్నాయి. స్థానికులు, స్థానికేతరులు, పెద్దల సిఫార్సుతో ఈ సహజ వనరుల దోపిడీ రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడే సాగుతున్నాయి. క్వారీలకు అనుమతి ఇచ్చే అధికారులు... ఎక్కడ మట్టి తవ్వకాలు చేస్తున్నారు..? ఏ సర్వే నంబర్ లో మట్టి తీస్తున్నారు..? ఈ కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతాయా.? వంటి విషయాలను ఏ మాత్రం పట్టించుకోవడంలేదని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మేము సంతకాలు పెట్టాం... మాకు అన్ని ముట్టింది... ఇక ప్రజా ఇబ్బందులతో మాకేం పని.? అనే విధంగా పరిస్థితి తయారయింది. వరదయ్యపాళెం మండలంలోని బత్తలవల్లం, చెదులపాకం, వితయపాలెం గ్రామాల వెంబడి అయితే మరీ దారుణంగా..చెరువులు, అటవీ భూముల సరిహద్దులను సైతం వదలకుండా ఎర్రమట్టిని తరలించేస్తున్నారు. అనుమతులు లేకనే ఇక్కడ అక్రమ



రవాణా జోరుగా సాగుతోందని సమాచారం. సత్యవేడు మండలంలోని దాసు కుప్పం ప్రాంతంలో ఈ మట్టి దోపిడీపై స్థానికుల నుంచి నిరసన సెగ తగిలింది. అనుమతులు ఒకచోట.. తవ్వకాలు మరొకచోట జరుగుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. సత్యవేడు నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారుల పనితీరు పై ప్రజా విమర్శలు వినిపిస్తున్నాయి.

**డీల్ సెట్ చేసుకున్నారా..?**

ఇక్కడ ఎర్రమట్టిని తరలిస్తున్న కొన్ని టిప్పర్ లారీలకు కనీసం నెంబర్ ప్లేట్ లు కూడా లేకపోగా, కొందరు క్లీనర్లే డ్రైవర్ల అవతారం ఎత్తి విపరీతమైన వేగంతో దూసుకుపోతున్నారు. ఆర్టీవో శాఖ అధికారులు ఇటువైపు రాకుండా ఉండేందుకు ఓ దళారిని ఏర్పాటు చేసుకుని ఓ టిప్పర్ లారీ కి నెలకు కొంత మామూలు ఇచ్చే విధంగా డీల్ సెట్ చేసుకొని ముందుకు సాగుతున్నారని సమాఛారం. పుత్తూరు ఆర్టీవో కు ఇక్కడ విషయాలపై అన్ని అవగాహన ఉన్నప్పటికీ... ఇటువైపు ఆయన రావడం చాలా అరుదైన విషయంగా స్థానికులు మాట్లాడుకుంటున్నారు. రెవిన్యూ, పోలీస్, రవాణా, మైనింగ్ శాఖ అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి.. ప్రజా ఇబ్బందులను దూరం చేసే విధంగా చర్యలు తీసుకొని అక్రమ మట్టి దోపిడీకి కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సత్యవేడు నియోజకవర్గ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు

# తెలంగాణ రైతాంగానికి పండుగ రోజు...

- **ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులు విడుదల**
- **రైతు శ్రేయస్సు తమ ప్రభుత్వం లక్ష్యం**




**హైదరాబాద్/జూన్ 30/ జన సంఘర్షణ**

తెలంగాణ రైతాంగానికి పండుగ రోజు. చెప్పిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేసింది. హైదరాబాద్ శిల్పకళా వేదికగా జరిగిన రైతు భరోసా సదస్సులో ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి కంప్యూటర్ మీట నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. వచ్చే 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లను విడుదల చేయాలన్న సంకల్పంతో తొలి విడతగా 41.37 లక్షల రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడానికి వీలుగా రూ. 2,482.02 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1600 రైతు వేదికల ద్వారా రైతాంగం ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నిధులను విడుదల చేశారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, జూపల్లి కృష్ణారావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వాకిటి శ్రీహరి , అజారుద్దీన్ , పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "రాష్ట్రానికి సంబంధించి గడిచిన 30 నెలలుగా సమాజంలో గౌరవం పెంచుకుంటూ విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించుకుంటూ వెళుతున్నాం" అని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ప్రజా ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆ రంగానికి చేసిన ఖర్చు గణాంకాలను ముఖ్యమంత్రి గారు రైతులకు వివరించారు. "గడిచిన 30 నెలల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 1.75 లక్షల కోట్లను ఖర్చు చేశాం. వచ్చిన మొదటి ఏడాదిలోగా 25.35 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రూ. 20,677 కోట్ల రుణాలను మాఫీ చేశాం. గత ప్రభుత్వంలో బకాయి పడిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా నిధులను చెల్లించాం. రూ. 10 వేలు ఉన్న రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచాం. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 27 వేల కోట్ల పైచిలుకు రైతు భరోసా నిధులు జమ చేశాం. తాజాగా ఇప్పుడు జమ చేయబోయే నిధులతో కలిపి రైతు భరోసా కింద 36 వేల కోట్లు చెల్లించాం. పండించిన పంటలకు బోనస్‌గా రూ. 4 వేల కోట్లు, వ్యవసాయ పనిముట్ల కోసం రూ. 2 వేల కోట్లు, బీమా కోసం రూ. 3.5 వేల కోట్లు చెల్లించాం. గడిచిన రెండున్నరేళ్లలో వడ్లు కొనుగోలు కోసం రూ. 80 వేల కోట్లకుపైగా చెల్లించాం.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co